శ్రీ రమణ జ్యోతి
నవంబర్ 2021
Sri Ramana Jyothi
November 2021

ఈ సంచికలో ...

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 88వ ప్రవచనం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) | జి. శ్రీహరిరావు | 10 |
| 3. | రమణ మార్గము సులభతరమా? | దోనెపూడి వెంకయ్య | 16 |
| 4. | శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు | మల్లాది ఫణిమాల | 24 |
| 5. | We are the World | Dr. K. Subrahmanian | 30 |
| 6. | Kavyakantha's *Chatvarimsat* | V. Krithivasan | 36 |
| 7. | How the Maharshi came to me | Robert Fuchsberger | 39 |
| 8. | Tales from Arunachalam | Swagat Patnaik | 42 |
| 9. | He gives unasked! | | 47 |
| 10. | The Spiritual Heart | T.K. Sunderasa Iyer | 50 |

**Events in Sri Ramana Kendram in November 2021**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 28th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
4. 19th - Karthika Mahadeepam

(Devotees may please note that due to social distancing, *satsangs* are being held online. For details, please contact Kendram Office)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# పేదలతో పంచుకొనడం భగవదేచ్ఛ

డా॥ కే.యస్. గారి 88వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

మన సంభాషణ అవతలివారిని బట్టి వుంటుంది. బాగా పరిచయమున్న వ్యక్తులతో మనం మౌనంగా కూడా గడపగలం. దగ్గరి స్నేహితులతోగాని, పలు సంవత్సరాలు గడిపిన భార్యతో గాని తక్కువ మాటలతో లేదా మాట్లాడకుండ వుండగలం. కాని మొదటిసారి కలిసిన వారితో పలు ప్రశ్నలు అడగడం, అడిగిన వాటికి సమాధానం చెప్పడం జరుగుతుంది. ఎందుకంటే, అలాంటి పరిస్థితుల్లో మౌనం భరించరానిది. బాగా పరిచయస్థులతో ఎక్కువగా మాట్లాడాల్సిన అవసరం వుండదు. మౌనంగా గడపగలం కూడ. అవగాహన పూర్తిగా ఏర్పడిన సందర్భాలలో సాధారణంగా మనం మాట్లాడడం ఎక్కువగా వుండదు. జ్ఞానులు ఆ స్థితిలో వుంటారు. శుద్ధ చైతన్యం చోటు చేసుకుని వుంటుంది. అలా ఇద్దరు వ్యక్తుల మధ్య కాకుండ అలాంటి స్థితిలో మాటల అవసరం చాలా తక్కువ. జ్ఞాని విషయంలో మర్కొరు అన్న ప్రసక్తి లేదు. అందుకే మాటలకు తావుండదు. అది అద్వైతం.

జ్ఞాని తనను అందరిలోను, వారు తనలో వున్నట్లుగాను భావిస్తారు. మన స్థాయిలో ఆలోచన లాగ, భేదాలుండవు. మనసు తొలగింపబడినప్పుడు, అహం నిర్మూలింపబడినప్పుడు, శుద్ధ చైతన్యం తప్ప ఏమీ వుండదు. జ్ఞానిని గురించి ఎంత మాట్లాడి

నప్పటికి, మనకు అర్థం కాకపోవచ్చు. అతనిగా అయినప్పుడే, ఆయన గురించి మనకు తెలుస్తుంది. మనసుకు అతీతమైన విషయాలు మనసుతో అవగాహన చేసుకోలేము. ఆత్మలో లీనమై నప్పుడే, మనసుకు అలాంటివి బోధపడతాయి. మనకు మనసంటూ ఒకటి వుంది, వ్యక్తిత్వమంటూ భావిస్తాము. మనసు ఆత్మలో లీనమైనప్పుడు నేను ఆత్మ నవుతాను. మన గురించి అసలైన అవగాహన కలగడానికి అదొక్కటే మార్గం. అది బయటి నుండి తెలియబడేది కాదు. దైవకృపతో మనమే సాధించేది.

## ప్రార్థనతోనే దైవ కృప

కృప అనేది నిరంతరం వున్నదే. కాని దాన్ని ప్రసాదించమని భగవంతుడిని ప్రార్థించాలి. ప్రభూ! నీ గురించి ఎప్పుడూ ఆలోచించు కుంటూ వుండేలాగ చేయమని దేవుడిని వేడుకోవాలి. మనంతట మనం ఆయన్ని ప్రేమించలేము. ఆయన అలా సంకల్పించాలి. భగవాన్ ఎల్లప్పుడూ నీ పాదపద్మాలను ప్రేమిస్తూ, వుండేలా దయ చూపమని అరుణాచలుని ప్రార్థించేవారు. సాధారణ ప్రేమలో కూడ, మనం మరొక వ్యక్తిని ప్రత్యేకించి అనుకుని ప్రేమించలేము. ప్రేమ అన్నది దానంతట అదే కలుగుతుంది. మీకు దానిపై అదుపు వుండదు. భగవాన్ పై మన ప్రేమ అలాంటిదై వుండాలి. దేవుడా! నేను నిన్ను ప్రేమిస్తాము అని అనలేము. అలా జరగదు. నీవే నిన్ను ప్రేమించేలాగ చేయాలి. ‘‘నేను ఈ నిధి కోసం ఎప్పుడూ కోరుకోలేదు. నీవే నాకు ఆ భాగ్యాన్ని దయ చేశావు. నీ పట్ల నేను

ఎలా కృతజ్ఞతను చూపగలను'' అని భగవాన్ వాపోయేవారు. భగవంతుడే దయతలచి తనకు శరణాగతి చెందేలాగ దయ చూపాలి. అప్పుడే శరణాగతి సాధ్యమౌతుంది, అప్పుడు మాత్రమే మనం ఆయన గురించి ఆలోచించ గలుగుతాం కూడ.

మరొక విషయం కూడ చెప్పాలి. మనం దేవునికి ఏదైన సమర్పించుకున్నప్పుడు, అది తిరిగి మనకు ప్రసాదంగా ఇవ్వబడుతుంది. కాని అది మనకు చెందదు. దానిని మనం ఇతరులతో పంచుకోవాలని నా వుద్దేశం. ప్రసాదం అంటే సుఖ, సంతోషమని అర్థం. సత్సంగాల సమయంలో అరటిపళ్ళు, బిస్కట్లు మొదలైనవి మనం ఆప్యాయతతో తెస్తాం. అంతా కలిసి బాగా ఎక్కువగానే అవుతుంది. ప్రతిసారి మనం దానినంతటినీ మనమే గ్రహించడం కాదు దరిదాపుల్లో అవసరమున్న వారికి పంచడం ముఖ్యం. అలాగ చేస్తే భగవాన్‌కు ఎంతో సంతోషంగా తృప్తిగా వుంటుంది. ఒక కష్టమైన సంగతి ఏమిటంటే, మనం భగవాన్‌ను ప్రేమిస్తాం గాని, యితరులను, అందునా భక్తులను ప్రేమతో చూడడం జరగదు. భక్తులను ప్రేమించాలని భగవాన్ ఎప్పుడూ చెప్పేవారు. వారిని ప్రేమతో చూసి, అవసరాలను గుర్తించాలి. సహాయం అవసరం వున్న వారందరినీ ఆదుకోవాలి.

## దేవునికి లంచమా?

శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులెందరో వుంటారు. సాధారణంగా భక్తులు "ప్రభూ! ఈ నా కోరిక తీరిస్తే నీ హుండీలో మూడు వందల

రూపాయల ముడుపు చెల్లించుకుంటాను" అని మొక్కుకుంటారు. ఒక విధంగా ఇది మన డొల్లతనాన్ని బయటపెడుతుంది. దేవునికి లంచం ఇవ్వవచ్చునని భావిస్తాం. వేంకటేశ్వరస్వామికి ఈ మొత్తం ప్రపంచాన్ని ఇచ్చినా, మనం ఏదో ఇచ్చామనడం భావ్యమా? మనకు దేవుడు ఇచ్చినదే, మనం తిరిగి ఇస్తున్నామనుకోవాలి. ఈ విషయమై భగవాన్ చాలా ఖచ్చితంగా వుండేవారు. మనం ఆలోచించక ఎప్పటి నుంచో దేవుడిని ప్రసన్నుని చేసుకునేందుకు ఇదొక మార్గమని భావిస్తూ వస్తున్నాము. అలా చేయకపోతే దేవుడు శిక్షిస్తాడంటాము. ఇలాంటివి అధిగమించాలి. దేవుడు నియంత కాదు. ఉపనిషత్తులు ప్రాథమికంగా చెబుతున్నది నీకు దేవునిపై, జ్ఞాని గురించి నమ్మకం వున్నా లేకున్నా సత్యాన్ని పాటిస్తే తప్ప ఆధ్యాత్మికత అన్నది లేనట్లే. అందుకే సత్యాన్ని పాటించడం ముఖ్యమైనదని ఉపనిషత్తులు తెలియజేస్తున్నాయి. 'సత్యం వద' అన్నది ఒక మూలసూత్రం. సన్మార్గాలలో మొదటిది సత్యం పలకడం. వ్యక్తి ఎప్పుడు ఆనందంగా వుంటాడు? ఎవరు ఆనందంగా వుంటారు? మన ఆలోచన, మన మాట, మన పని తీరు పొంతన లేనివిగా వున్నప్పుడు మనం సంతోషంగా వుండలేము. ఆలోచన ఒకటి, చెప్పడం ఒకటి, చేయడం మరొకటి అయిన సందర్భం అది. మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మనః మనసు, మాట, కర్మ ఆచరణ ఒకటే అయి వుండడం ముఖ్యం. ఆ మూడింటి మధ్య పొంతన, ఏకత్వం లేనప్పుడు మనిషికి ఆనందం వుండదు. మహాత్ముల విసయంలో వాటిలో ఏ తేడాలు కనిపించవు. భగవంతుని కృప వున్నప్పుడు వాటిలో ఏకత్వం ఏర్పడుతుంది.

భగవంతుడు వున్నాడా లేదా అన్న నమ్మిక వున్నా, లేకపోయినా, అది వేరు, అని బుద్ధుడు అంటూ కర్మ సరియైనదిగా వుండాలని బోధించేవాడు. ఆయన ప్రతిపాదించిన అష్ట సూత్రపథంలో ప్రముఖంగా నిజాయితీ, కరుణ, జాలి ప్రముఖమైనవి. మనం ఆచరించే కర్మల్లో, సరియైన నడత, ప్రేమ, కరుణ, ముఖ్యంగా దయాగుణం లేనప్పుడు అది ఆధ్యాత్మికతను కోల్పోయినట్లే అన్నారు.

## కర్పూర హారతి, ఉద్దేశం

నేను మిమ్మల్ని కోరేదేమిటంటే, ప్రత్యేక సందర్భాలలో, లేదా పండుగ రోజుల్లో ఎన్నో రకాల పిండివంటలు చేసుకుని మనమే తినడం కంటే, మన దరిదాపుల్లో వుంటున్న పేదలు, అవసరమున్న వారికి పంచడం ఎంతో మంచిది. ఆర్భాటంగా ఏవేవో ఆచరించడం, కర్పూర హారతులివ్వడం వంటివి అనవసరం. మన కేంద్రం స్థాపించిన తొలిరోజుల్లో భగవాన్ ఫోటో ఒకటి వుండేది. ఆ తరువాత అగరొత్తులని, కొన్నాళ్ళకు అరటిపళ్ళు, చోటు చేసుకున్నాయి. పోను పోను ఆదివారాల్లో, విందులాగ జరపడం మొదలైంది. అసలు కర్పూర హారతిలోని ఆంతర్యమేమిటి? వేరే ద్రవ్యాలను వెలిగించాలంటే, అవి వెలగడానికి సమయం పడుతుంది. కర్పూరం అలా కాదు. వెంటనే వెలగడమే కాకుండ, హారతి ఇవ్వగానే, కర్పూరం పూర్తిగా కాలిపోయి, ఏమీ మిగలదు. మన పూర్వీకుల అసలు ఉద్దేశం ఏమంటే పూజ, భజన, సత్సంగం ఇలాంటివి ముగిసేటప్పటికి, మన మనసులు కర్పూరం లాగ తేలికై, వైరాగ్యం,

వివేకంతో వెలిగి, ఆ వెలుగుతున్న మనసును ప్రభువుకు అర్పించాలి. అలా కాలుతున్న మనసును అర్పిస్తే అది లేశమంత కూడ ఆయన మిగలకుండ చేస్తాడు. అది, కర్పూర హారతి ఉద్దేశం. అంతేకాని, దేవుడా, నాకది కావాలి, ఇది కావాలి అని కోరుకొనడం కాదు. ఏదైనా సరే, మనకు ఆశతో కావాలనుకున్నది కాదు, మనకు అవసరమైనది ఆయన తప్పకుండ ప్రసాదిస్తారు. ఇతరులెవరో ఏదో చేస్తున్నారని కాకుండ మనం ఉన్నత ఆశయాలకు కట్టుబడి పద్ధతులను ఏర్పరచుకోవాలి.

**ఆర్భాటాలు అనవసరం**

ఇక రెండవ విషయం ఏమిటంటే భగవాన్ జీవనశైలి, విధానము, ప్రపంచంలోనే అతి సరళమైనది. మనం ఆర్భాటం కోసం, మెప్పు కోసం ఏదీ పాటించరాదు. ఎన్నో ఏళ్ళ పాటు ఆయన రోజుకొకసారి మాత్రమే భుజించేవారు. కేంద్రంలో మనం జరుపుకునే ప్రత్యేక సందర్భాలలో, భక్తి కొద్ది భక్తులు ఎన్నో తినుబండారాలు తెస్తారు. చివరకు అందరూ ఏ తేడా లేకుండ కూర్చుని సహపంక్తిలో ప్రసాదాన్ని ఆరగిస్తారు. అలాగ ఏ తేడాలు లేకుండ ప్రవర్తించడం సంతోషదాయకమే.

కాని భక్తులు తమకు తోచినవి సేకరించి, తమ పరిసరాలలో వుండే పేదలకు, వాటి అవసరం వున్న వారికి పంచడం ఎక్కువ ముఖ్యం. అలాంటి ఆహారం, నిజంగా అవసరం లేని భక్తులకు ఇవ్వడం కంటే బీదలకు ఇస్తే, భగవాన్ ఎంతో సంతోషిస్తారు. కాని

మనం మామూలుగా ఎవరికి ఇస్తున్నాము? ఆహారం నిజంగా అవసరం లేని వారికి ఇస్తున్నాము. భక్తిపూర్వకంగా సమర్పించాలనుకున్నప్పుడు, పేదలకు ఏమి ఇవ్వగలమన్నది ప్రధానంగా ఆలోచించాలి. భగవాన్ ఉద్దేశంలో పేదలకు, లేదా కుక్కలకు, పక్షులకు ఇచ్చే ఆహారం తాజాగా వున్నదే ఇవ్వాలి. బహుశః ప్రపంచంలో ఒక్క రమణాశ్రమంలోనే, మిగిలిపోయినది కాకుండ, తాజా ఆహారాన్ని మాత్రమే సాధువులకు ఇవ్వడమన్న ఆచారం వుంది. అవసరమున్న వారికి ఇచ్చిన తరువాతనే భక్తులు పంచుకోవాలి. నా ఉద్దేశంలో, తేగలిగితే, భక్తులు ఏదో పండును తెచ్చి, సత్సంగం తరువాత కొంచెం పంచుకోవడం ఉత్తమం. ప్రతి సత్సంగం రోజూ, భక్తులకు మిశ్రీ (కలకండ) ఇచ్చినా సరిపోతుంది. దేవాలయాలు, చర్చిల బయటి ఎందరో పేదలుంటారు. వాళ్ళకు సహాయపడడం మంచిది. ఆఖరుకు మనం గుర్తుంచుకోవాలసినది, భగవంతుడు ప్రత్యేకించి ఏమీ కోరడని, మిమ్మల్ని మీరు సమర్పించుకోవాలన్నది ఆయన ఆశిస్తాడని గమనించండి. దానికి కూడ భగవత్కృప అవసరం.

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు

## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

శ్రీరామకృష్ణ పరమహంస చెప్పిన విషయములను ఇక్కడ ప్రస్తావించుట సమయోచితము. "నీ భార్యా బిడ్డల కోసము నీవు రోదించు దానిలో పదవ వంతు భగవంతుని కోసం రోదించినట్లయిన, పరమాత్మను తప్పక చూడగలవు. పైన ఉదహరించిన తిరువాచకములోని చరణము, అమెరికా భక్తురాలు శ్రీమతి ఎలియనార్ పాలీనోయిని ఉద్దేశించి చెప్పబడినది. 1946లో శ్రీభగవాన్ ఆగమన స్వర్ణోత్సవ సందర్భముగా ఆవిష్కరించిన ప్రత్యేక ప్రచురణ కొరకు ఆమె ఒక వ్యాసము రచించారు. రెండు నెలలు శ్రీ భగవాన్ సన్నిధిలో గడిపి తిరిగి స్వదేశమునకు వెళ్ళు సమయంలో, ఆమె దుఃఖం ఆపుకోలేక తీవ్రముగా రోదించసాగిరి. ఇతరులకెవ్వరికీ చెప్పని విధముగా, శ్రీ భగవాన్ ఆమెకు స్వాంతన కూర్చు విధముగా సంభాషించి, ఆమె దుఃఖించరాదనీ, ఆమె ఎక్కడికి వెళ్ళినా తానక్కడే వుందుననీ సముదాయించిరి. ఆ ప్రత్యేక సంచికలో (రెండవ ప్రచురణ-362 పేజీలో) "నీవెక్కడికి వెళ్ళినా ఎప్పుడూ నీతోనే వుంటాను'', అన్న శ్రీ భగవాన్ మాటలు ఉదహరించారు శ్రీమతి నోయ్.

హాలులో శ్రీ భగవాన్ సన్నిధిలో ఉన్నప్పుడు తరచూ ఆమె విలపిస్తూ వుండేవారు. ఈ సంగతి ప్రస్తావిస్తూ, ఆమె శ్రీ భగవాన్‌ను తన అశ్రువులతో కట్టి వేసుకున్నారనే వాడిని. ఆ సందర్భంగా

తిరువాచకంలోని ఆ చరణం గురించి చెబుతూ, నాకు అది తెలియదా అని అడిగారు. నన్ను వారు ఎన్నో విధాలుగా ప్రోత్సహించి, తన కరుణ ప్రసరించేవారు. నేనొకసారి తిరువాచకం నుండి యీ పాట పాడాను:

"నీ వెటువంటి విత్తనాలు నాటకుండా పంట పండిస్తావు. భూమ్యాకాశాలను నీ నుండే వెలుపలికి తీసుకువచ్చి, మళ్ళీ వాటిని నీలోనికే తీసేసుకుంటావు. నాలాంటి అధముణ్ణి, కుటిల ఆలోచన లున్న వాడిని కూడా నీవు నీ దగ్గరకు ఆకర్షించుకున్నావు. నీ పట్ల భక్తితో నన్ను పిచ్చి వాడిని చేసి, నీ ఇతర భక్తులతో కలిసి వుండుటకు అర్హుడిని చేశావు! ఒక చెట్టును పెంచి పోషించిన వాడెవ్వడికీ, ఆ చెట్టును అది విష వృక్షమయినా, నరకడానికి మనస్సు ఒప్పదు".

ఆ చివరి చరణము పాడుతూ వున్నప్పుడు, 'నేను కూడా అంతే!' అన్నారు శ్రీ భగవాన్. నేను ఆ చివరి పాదం పాడుతున్నప్పుడు, తడబడడం వల్ల కానీ, పాట మరచి పోవడం వల్ల గానీ శ్రీ భగవాన్ సహాయం కోరలేదు. శ్రీ భగవానే, 'నువ్వెందుకు ఆ పాట పాడుతున్నావో నాకు తెలుసు. తిరువాచకం నుండి అరుల్పుత్తు అనే పాట తరచుగా పాడే వాడిని. పూర్వపు రోజులలో నేను అదెందువే అని పాడుతున్నప్పుడు, శ్రీ భగవాన్ 'భయపడకు' అని అర్థము వస్తుందని గుర్తు చేశారు. కానీ ఆ పదానికి 'ఎందువల్ల?' అని కూడా అర్థము వస్తుంది. నేను పాడిన తీరులో, ఈ తేడా నాకు వివరించడానికి శ్రీ భగవాన్ నాకు గుర్తు చేశారు.

అలాగే, నేను తిరుప్పొరూర్ సన్నిధిముందు నుండి పాడుతున్నప్పుడు, ఒక చరణం వద్దకు వచ్చినప్పుడు, నేను పాడిన తీరులో, 'ఓ తిరుపోరూర్ దేవా! నాకు ముక్తి నెప్పుడు ప్రసాదిస్తావు?' అని నేను అర్థము చేసుకున్నట్లుగా ధ్వనించింది. శ్రీ భగవాన్ ఇచ్చిన వివరణ ప్రకారము, తిరుపోరుర్ దేవుణ్ణి స్మరించడం వల్ల ముక్తి వస్తుంది అని కూడా అర్థము చేసుకోవచ్చు.

ఈ తమిళ పారాయణాల గురించి ముగించే ముందు, శ్రీ భగవాన్ తరచుగా ఉదహరించేవీ, భక్తులను చదవమని సలహా ఇచ్చే వాటిని గురించి చెప్పటం భక్తులకు లాభదాయకమని తలుస్తాను. తిరువాచకంలో శివపురాణమంటే శ్రీ భగవాన్‌కు చాలా ఇష్టం. ఒకసారి నాతో "పది మంది కలసి చక్కగా ఏక కంఠంతో పాడితే ఎంత గొప్పగా వుంటుందో" అన్నారు శ్రీ భగవాన్. ఆత్మ సాక్షాత్కారము పొందినప్పుడు పొందే మహాదానందము గురించి వివరిస్తూ పద్యాలు పఠించారు శ్రీ భగవాన్. ఇదే విషయం గురించి, యింకొక సందర్భంలో తిరువాచకం నుండే ఒక పద్యము చదివి వినిపించారు.

తిరువెంబావైలోని 18వ చరణములో నిక్షిప్తమయిన నిగూఢ సత్యాలను శ్రీ భగవాన్ గొప్పగా శ్లాఘించారు. నయనాలకు అమృత తుల్యమయిన ఆ దేవ దేవునకు జేజేలు. ఆ అమృత భాండమయిన జగన్నాథుని వర్ణించు పాటలే అమృత తుల్యములు అని దాని అర్థం. మరొక పద్యాన్ని శ్రీ భగవాన్ తరచూ ఉదహరించేవారు: 'ఆయన సన్నిధికి చేరువైన కొలదీ, మనము సూక్ష్మరూపులమై

పోయి, అణుపరిమాణము చెంది, చివరకు వారిలో ఐక్యమై పోతాము', అలాగే పదవ పద్యము కూడా!

ఒకసారి శ్రీ భగవాన్‌తో ముచ్చటిస్తున్నప్పుడు, కందర్ అనుభూతి, కందర్ షష్టికవచం గురించి ప్రస్తావించి, చాలా మంది దానిని పారాయణ చేస్తారని చెప్పడం జరిగింది. దాని వల్ల ఎంత లాభమో తెలుసా మీకు? అన్నారు శ్రీ భగవాన్. తిరుప్పుగళ్ నుండి 'తెలిసినవాడిని గురించి తెలుసుకొనుట విజ్ఞత' అనే చరణాన్ని ఉదహరించేవారు శ్రీ భగవాన్. అలాగే ఒక్కోసారి వివిధ సందర్భాలలో శ్రీ అరుణగిరి నాథర్ ప్రార్థించిన మీదట ప్రభుదేవరాయరుకు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దర్శనమివ్వడాన్ని గురించి కూడా శ్రీ భగవాన్ వివరించేవారు. తిరుప్పుగళ్ నుండి శ్రీ భగవాన్, భక్తులకు సుపరిచితమైన ఇంకొక పాట నీలంగోళ్ మేహత్తిళ్ మయిల్ మీదే అనే పాటను పెళ్ళి కావలసిన యే ఆడపిల్ల అయినా చిత్తశుద్ధితో పాడి శ్రీ భగవాన్‌ను ప్రార్థిస్తే ఆమె కోరిక నెరవేరుతుందని భక్తుల నమ్మిక. ఆ పాట అర్థాన్ని ఒకసారి శ్రీ భగవాన్ నాకు వివరించారు. పాట రెండవ భాగము యొక్క అర్థము చాలా ముఖ్యమైనది, చాలా విశేషమైనదినూ, అర్థము ఇలా వుంటుంది. "కరుణ అనే శూలముతో జనన మరణముల సముద్రమును నీవు ఇంకిపోయేలాగా చేయగల సమర్థుడవు. పంచేంద్రియములనబడు రాక్షసులకు నీవు బద్ధ శత్రుడవు. ప్రతి జీవి హృదయములో 'నేను' అని ప్రతిధ్వనిస్తూ వేదసారమూ నేనే, వేద గమ్యమూ నేనే అని వక్కాణించువాడివి నీవే".

చాలాసార్లు నేను తిరుప్పుగళ్ నుండి ఎల్‌కడల్ మనలై పాడుతున్నప్పుడు, 'ఆయన వాళ్ళందరి నుండీ (రాబందులు, నక్కలు, యముడు, బ్రహ్మ) వకాల్తా పుచ్చుకున్నారు' అనే వారు శ్రీ భగవాన్. సంభాషణల సందర్భములో శ్రీ భగవాన్ తేవారముల గురించి కూడా ప్రస్తావించేవారు. తేవారం రచయితలయిన ముగ్గురు మహర్షుల పట్ల శ్రీ భగవాన్‌కు చాలా పూజ్యభావముండేది. వారు వ్రాసిన పాటలను శ్రీ భగవాన్ చాలా ప్రశంసించేవారు. కానీ ముగ్గురు మహాత్ములలో శ్రీ జ్ఞాన సంబంధుల వారిలో భగవత్కృప సంపూర్ణంగా మూర్తీభవించిందని శ్రీ భగవాన్ నమ్మిక అని నేను గుర్తించాను. శ్రీ సంబంధుల వారు తరచూ తిరువణ్ణామల గురించి ప్రస్తావించేవారని శ్రీ భగవాన్ తెలియచేసేవారు. "తమ కీర్తనలను గానం చేసేవారికి మోక్షం తథ్యమని శ్రీ సంబంధుల వారు ఎంత ఆత్మ విశ్వాసంతో చెప్పేవారో," అని శ్రీ భగవాన్ చాలాసార్లు అన్నారు. "ఆయన సాక్షాత్తూ భగవంతుని పుత్రుడు కదా," అన్న భావంతో, తమిళ పద్య రచనలలో సహజంగా వుండే అతిశయోక్తులు, వారు పళనిని వర్ణించే తీరులో మనం గమనించ వచ్చు. ఆ ప్రాంతపు పచ్చదనాన్ని గురించీ, అచ్చటి సస్యశ్యామల మైన భూమి గురించీ వారి వర్ణనలు అద్భుతంగా ఉంటాయి. దానికి సంబంధించిన తేవారాన్ని నేను మొట్టమొదట శ్రీ భగవాన్ వద్దనే విన్నాను. పాండ్యరాజ్య మహారాణి, జైనులతో వాదించుటకు శ్రీ సంబంధుల వారిని పిలిపించుటా, వారు దిగ్విజయంగా ఆ కార్యాన్ని నిర్వహించుటా, శ్రీ భగవానులే నాకు వివరించి చెప్పారు.

మహారాణి శ్రీ సంబంధుల వారిని మొదటిసారిగా చూసి, ఆయనను కేవలం ఏడు సంవత్సరాల పసివాడిగా గుర్తించి, చాలా కంగారు పడినప్పుడు సంబంధుల వారు ఈ తేవారం పాడారని నానుడి. ఆ పదికాన్ని శ్రీ భగవాన్ పూర్తిగా చదివి వినిపించడమేకాక, ఎలా పాడాలో కూడా నాకు నేర్పారు. శ్రీ సంబంధుల వారు జైనుల పేరు ఉదహరించినప్పుడు శ్రీ భగవాన్ పకపకా నవ్వారు. ప్రతి పద్యము చివరి చరణంలో, 'భగవంతుడు నాలోనే ఉన్నాడు', అని వారి నమ్మికయే, ఆయన ధైర్యానికి కారణం అని విశదీకరించేవారు శ్రీ భగవాన్.

తిరువణ్ణామల గురించి వ్రాయబడిన పాటలంటే శ్రీ భగవాన్‌కు చాలా ఇష్టం. అందులో ముఖ్యంగా ప్రసిద్ధులైన ఋషులు, మునులు రాసిన పాటల పట్ల శ్రీ భగవాన్ చాలా యిష్టత కనపరిచేవారు. తిరువణ్ణామల గురించి వ్రాయబడిన తేవారముల నన్నిటిని సేకరించి తేవారపూంగొత్తు అను పేరుతో ప్రచురించారు 'రమణ పాదానంద'. ఈ పాటల పట్ల వున్న మక్కువతో, సాయంత్రము ఏడు, ఏడున్నర గంటల మధ్య హాలులో జరుగు తమిళపారాయణంలో భాగంగా వీటిని వుంచేటట్లు చేశారు శ్రీ భగవాన్.

(సశేషం)

# రమణ మార్గము సులభమా?

శ్రీ దోనెపూడి వెంకయ్య

భగవాన్ శ్రీరమణ మహర్షి తమ "ఆత్మవిద్యా కీర్తన"లో అత్యంత సులభం, ఆత్మ విద్య అత్యంత సులభం" అని చెప్పారు. అనుపల్లవిలో "ఎంతటి మందమతికైనా హస్తామలకం సైతం అసత్యమని తోచవచ్చునేమో కాని, ఆత్మ మాత్రం సత్యము, సుస్పష్టము" అని చెప్పారు. హస్తామలకాన్ని గూర్చి మరోచోట వివరిస్తూ ఇలా చెప్పారు: "అరచేతిలో ఉన్న ఉసిరి కాయను చూడాలంటే, ఉసిరికాయ అంటూ ఒకటి ఉండాలి. అది ఉండేందుకు అరచేయి ఉండాలి. దాన్ని చూచేందుకు కళ్లు ఉండాలి. కళ్ల వెనుక మనస్సు ఉండాలి. ఇలా నాలుగు విషయాలు ఉండాలి. ఇవి యేవీ లేకుండానే పామరుడు సైతం, "నేనున్నాను" అంటాడు. అంటే ప్రతి వానికి తన ఉనికి యొక్క ఎఱుక సహజంగా ఉంటుంది. అందుకు ఏ ఉపకరణాలూ అక్కర లేదు. యోగవాసిష్ఠంలో ఇంకా యిలా చెప్పబడింది: "ఆత్మ విద్య చిగురుటాకును చిదుమటం కంటె, కనురెప్పలు మూయటం కంటె, వెన్నపూస మీది వెంట్రుకను తీయటం కంటె సులభం" ఇదే మాట సీతారామాంజనేయ సంవాదం అనే వేదాంత గ్రంథంలోనూ ఉంది.

అయితే ఆత్మవిద్య ఎవరికి సులభమని భగవాన్ చెప్పారో మనం తెలుసుకోవాలి. వివిధ గ్రంథాలలో ఈ అంశాన్ని గురించి భగవాన్ చెప్పిన మాటలు ఇలా ఉన్నాయి: "విచారమార్గము పరిపక్వ జీవునికే ఉద్దేశింపబడింది. ఇది అపక్వ చిత్తులకు

పట్టుబడదు. (రమణోపదేశమంజరి, అభ్యాస ప్రకరణం మరియు రమణాశ్రమ లేఖలు, 12-9-1947) మొద్దుగా ఉన్న గడ్డపాఱను సూదివలె తీసికొని సన్నని దారముతో అతి సున్నితమయిన పట్టు వస్త్రమును కుట్టుట సాధ్యము కానట్లు, మందమతులకు ఆత్మ విచారణ సాధ్యము కాదు. (విచార సంగ్రహము, 'ముక్తి' అనే ఎనిమిదవ అధ్యాయం మరియు పాదమాలై). 'నేను' యొక్క మూలమైన బ్రహ్మమును చేరుట రోకలిబండవలె ఉన్న మందబుద్ధికి అసంభవము. (గువాకో, 446 పద్యము). మలిన వాసనల కారణంగా యోగ్యత కోల్పోయిన మనస్సుకు విచారార్హత లేదు. అట్టి మనస్సు పచ్చితుంగయే. (గు.వా.కో., 763వ పద్యము). గాలి చేత అతి చంచలమైన దీపమును గొని అతి సూక్ష్మ వస్తువుల నిర్ణయము సాధ్యము కానట్లు, స్థూలమై, రజస్తమో గుణవశమైన మనస్సు చేత వస్తువు యొక్క అనుభవము సాధ్యము కాదు. (విచార సంగ్రహము, 8వ అధ్యాయము, 'ముక్తి')

ఒక వాక్యములో చెప్పాలంటే ఈ మార్గము పక్వచిత్తులకే గాని, గడ్డపాఱవలె, రోకలిబండవలె, పచ్చిదుంగవలె ఉన్న అపక్వ చిత్తులకు పట్టుబడదు. ఇది భగవాన్ స్పష్టముగా, నిర్ణయముగా చెప్పిన మాట.

అయితే పక్వచిత్తులంటే ఎవరు? సంసిద్ధత, యోగ్యత, భగవత్కృప - ఈ మూడూ ఎవరికైతే ప్రాప్తమయి ఉన్నాయో, వారే పక్వచిత్తులు.

మొదటిగా చెప్పిన సంసిద్ధత అంటే ఏమిటో బాల వెంకట్రామన్ యొక్క మహాప్రస్థానమును స్మరించుకుంటే తెలిసి

పోతుంది. ఆ 16 సం॥ల బాలుడు తిరువణ్ణామలై వెళ్లే ముందు ఎవరి దగ్గరా శలవు శాంక్షన్ చేయించుకోలేదు. అనుమతి తీసుకోలేదు. రానూపోనూ రైల్లో రిజర్వేషన్ చేయించుకోలేదు. గమ్యం చేరిన తరువాత అక్కడి భోజనాదులకై తగిన వసతి ముందుగా ఏర్పాటు చేసికొని పోలేదు. దగ్గర పైకం గాని, (మొదట 3.00, కల్లూరులో 4.00 రూ. తప్ప) ఏ.టి.ఎమ్. కార్డుగాని ఉంచుకోలేదు. అసలు తిరుగు ప్రయాణం చేయాలన్న తలంపే పెట్టుకోలేదు. అది ఒక అడ్వెంచర్ అంతేగాని ఏదో ప్లెజర్ ట్రిప్ లాంటిది కాదు. అది సీతాదేవి అగ్నిప్రవేశం చేసి, రాముని సన్నిధికి చేరటం వంటిది. తన తలను బలివేదికపై పెట్టి, కత్తిపట్టుకొని తన చేతితో తన తలను తనే నరుక్కోవటం లాంటిది. అప్పుడు దేహంలో చెప్పలేని మంట, మనస్సులో తీవ్రమయిన తపన, హృదయంలో అంతులేని వేదన - ఇవి బాలవెంకట్రామన్‌లో ఉన్నాయి. అట్టి మనఃస్థితి ఉండటం సంసిద్ధత అనిపించుకుంటుంది.

ఇక రెండవది అయిన యోగ్యత విషయానికి వస్తే - సాధకులలో ఐదు తరగతుల వారు ఉంటారని ఒక తమిళ వేదాంత గ్రంథంలో ఉన్నది:

మందతమ స్థాయిలో ఉన్న వాళ్లు మొదటి తరగతికి చెందినవాళ్లు. వీళ్లు బండరాయి లాంటి వాళ్లు. రాతిలో ఉన్న పనికిరాని పెచ్చులు. ఉలితో చెక్కి, అవతల పారవేస్తేనే గాని, అందులో దాగి ఉన్న విగ్రహం బహిర్గతం కాదు. పచ్చి అరటి బోదె నిప్పుల్లో పడవేస్తే ఎంతో సేపటికి గాని కాలదు.

మందస్థాయిలో ఉన్న వాళ్లు రెండవ తరగతికి చెందిన వాళ్లు. వీళ్లు ఇనుపకడ్డీ లాంటి వాళ్లు. ఎర్రని నిప్పుల్లో బాగా కాల్చి, సమ్మెట పోటులు వేస్తేనేగాని దాన్ని విగ్రహంగా మల్చటం సాధ్యం కాదు. పచ్చి కట్టెలు నిప్పులో వేస్తే, ఎక్కువ సేపటికి గాని మండవు.

మధ్యమస్థాయిలో ఉండే వాళ్లు మూడవ తరగతికి చెందిన వాళ్ళు. వీళ్లు కొయ్యదుంగ లాంటి వాళ్లు. వడ్రంగి బొడిసెతో చెక్కి ఉలితో మలిస్తేనేగాని కొయ్యబొమ్మ తయారుకాదు. బొగ్గులు నిప్పు అంటుకొన్న కాసేపటికి గాని నిప్పు రాదు.

ఉత్తమస్థాయిలో ఉండే వాళ్లు నాలుగవ తరగతికి చెందిన వాళ్లు. వీళ్లు వెన్నపూసలాంటి వాళ్లు. వెన్నముద్దతో బొమ్మను చేయటం తేలిక. దూదికి నిప్పు అంటుకుంటే, మరుక్షణంలో అది కాలి మండిపోతుంది.

ఉత్తమోత్తమ స్థాయిలో ఉండేవాళ్లు ఐదవ తరగతికి చెందిన వాళ్లు పతివ్రత అయిన స్త్రీ లాంటి వాళ్లు. ఆమె తన భర్త యొక్క మరణవార్త విన్న మరుక్షణమే ప్రాణాలు విడుస్తుంది.

ఉత్తమోత్తములు గురుదేవుని వీక్షణ మాత్రం చేత సమాధి స్థితిని పొందుతారు. ఆత్మానుభవమును పొందుతారు. ఉత్తములు గురుబోధ అయిన 'తత్త్వమసి' అన్న వాక్యమును విన్న మాత్రాన ఆత్మస్థితిని పొందుతారు. మధ్యములు, మందులు, మందతములు - ఈ మూడు తరగతులకు చెందిన సాధకులు ఇలా కాదు. వాళ్ళు స్తోత్రము, జపము, విగ్రహారాధనము, ప్రాణాయామము, మొదలయినవి అవలంబించి పరిపక్వచిత్తులై, విచారమార్గంలోకి

ప్రవేశించవలసి ఉంటుంది. (రమణోపదేశ మంజరి, అభ్యాస ప్రకరణము మరియు రమణాశ్రమ లేఖలు 12-9-47)

గురువాచక కోవైలో ఇంకా ఇలా చెప్పబడింది:

“మిత సాత్త్వికాహార నియతితో కూడిన అఖండ నామ జపము యొక్క గాని, ప్రీతిపూర్వక మూర్తి ధ్యానము యొక్కగాని నిరంతరాభ్యాసము చేయగా చేయగా సంచితములయిన వాసనలన్నీ నశించి మనస్సు ఏకాగ్రమై బలము పుంజుకోగలదు. (గు.వా.కో. 761) బలముగా లేని పునాదులపై నిర్మించిన పెద్ద భవనము క్రుంగి, కూలిపోయి ఎల్లరకు పరిహాస పాత్రమగుచున్నది. కనుక సాధకులు అనగా మధ్యములు, మందులు, మందతములు) ప్రప్రథమముగా ఏ విధముగానైనను భక్తి వైరాగ్యములు అభ్యసించుట కర్తవ్యమై ఉన్నది. (గు.వాకో. 826)

భగవత్కృప అనే మూడవ అంశం ఉన్నది. “భగవాన్, మీరు ఆత్మ విద్య అత్యంత సులభం” అని ఆత్మ విద్యాకీర్తనలో చెప్పారు. కాని నాకేమో అది అత్యంత కష్టం అనిపిస్తోంది, అని అడిగిన ఒక భక్తునితో భగవాన్ ఇలా చెప్పారు: “చూడండి, ఆ కీర్తనలో ఐదవ చరణంలో ‘కృప కావలయును’ అని ఉంది. భగవత్కృప ఉంటే ఆత్మ విద్య సులభమే నండి” కాబట్టి రమణానుగ్రహ ప్రాప్తి కోసం మనం నిరంతరం రమణ నామస్మరణం, రమణ మూర్తి ధ్యానం, రమణ జీవిత చరిత్ర పారాయణం చేయాలి. రమణ కృప అనుభూతం కావాలంటే ఇదే దారి.

Devotion to the physical Bhagavan opens up to divine grace. The form (saguna) of Bhagavan is identical with the formless (Nirguna) ---- we need to form an intimate bond with Bhagawan. We can meditate on his form, much like breathing. We can read and listen to stories about his life ---- There is a distinctive presence and it responds. It is a mystery .... we must allow his grace to guide us. This is the miracle....

Consciousness of the nama leads to the consciousness of the named. A mind that is immersed in God's name will eventually becomes divine. The Jeeva becomes Siva through the name.

“నీ మనస్సు అమనస్సు అయ్యేవరకు, నామరూపములను ఆరాధించమని యోగవాసిష్ఠంలో ఉన్న మాట. ధరోహతిముని 1931లో భగవాన్‌కు వ్రాసిన ఒక ............లో “ఇప్పుడిక భక్తి చేతనే తృప్తి పొందగోరు చున్నాను... ఆ భక్తి ప్రథమస్థానము. భగవాన్ మహర్షి” అని విన్నవించుకున్నారు.

It is impossible to realize without Guru's grace, however much you practice.. When you surrender, grace descends. It is మార్జాల కిశోరభక్తి. All your efforts cease. You wait for grace. The secret lies in surrender.

ఈ పై అంశాలు దృష్టిలో ఉంచుకొని నప్పుడు, పక్వచిత్తులమా, అపక్వచిత్తులమా అని ఆలోచించుకుంటే ఏం తెలుస్తున్నది? ఇన్నాళ్లుగా, ఇన్నేళ్లుగా రమణాశ్రమ యాత్రలు చేస్తూ, రమణ తత్త్వ

సాధనలో పూర్తిగా మునిగి ఉన్నామనుకుంటున్న నాకూ, నాలాంటి మరికొందరు భక్తులకూ, "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదేమో" అని అనిపిస్తోంది. కారణం స్పష్టమే.

బహు దశాబ్దముల రమణ తత్త్వ సాధన తరువాత కూడా గ్రంథి విచ్ఛేదం ఇంకా కాలేదంటే దాని అర్థం ఏమిటి? గ్రంథి విచ్ఛేదం కావటం అంటే ఏమిటో గు.వా.కో. లోని 942, 943, 944 పద్యాలలో యిలా వివరింపబడింది.

942. మనస్సు తనకు ఎదురైన దుఃఖములకు క్రుంగక, సుఖములకు ఏ మాత్రము పొంగక (పొగడ్తలకు పొంగక, తెగడ్తలకు క్రుంగక అని చేర్చుకోవచ్చు). సమభావముతో, ఉదాసీనముగా ప్రశాంతముగా ఉన్నచో, అట్టి స్వభావము గ్రంథి ఛేదమునకు ముఖ్యమయిన గుర్తు.

943. గతములో జరిగిన దానిని గురించి చింతించక, భవిష్యత్తులో పొందవలసి యున్న దానిని గురించి ఊహించు కొనక, వర్తమానమున విశదములై యున్న సంభవములకు సైతము సాక్షిమాత్రునిగా నిలిచియుండి, నిరాటంకముగా శాంత్యా నందమయుడై యున్నచో గ్రంథిభేదమునకు అదియే శ్రేష్ఠమయిన గుర్తు.

944. ఏ తలపు నిన్ను చేరినను ఆత్మ లేకుండ అది నిన్ను చేరలేదు. అది దానికి తప్పనిసరి. అందుచేత "అయ్యో! ఆ కాల వ్యవధిలో (తలపులు చేరిన సమయమున) ఆత్మస్థితి నానుండి తొలగిపోయినదే" అని చెప్పెడి ఆత్మ విస్మరణానుభవము లేకుండ ఉన్నచో, అదియే గ్రంథి విచ్ఛేదమునకు గుర్తు.

అందుచేత మేము పైన చెప్పిన మొదటి మూడు (మందలుకు, మంద, మధ్యమ) తరగతులకు చెందిన వాళ్లమే కాని, నాలుగవ లేక ఐదవ (ఉత్తమ, ఉత్తమోత్తమ) తరగతులకు చెందిన వాళ్లము కాదు. ఇందులో అనుమానమే లేదు. ఇది ఆత్మ నింద కాదు. యథార్థ స్థితి. కాబట్టి ఈ స్థితిలో ఉన్న మేము రమణ సత్సంగములలో రమణ నామ సంకీర్తనము, రమణ భజన, రమణ అష్టోత్తర శతనామ స్తోత్ర పారాయణము, శ్రీ అరుణాచల అక్షరమణమాలా పారాయణము, రమణుల జీవితంలోని వివిధ ఘట్టాల వివరణ - వీనికి ప్రాముఖ్యం యిస్తున్నాము. రమణ తత్త్వాన్ని గురించిన ప్రసంగాలు, చర్చలు మొదలైనవి intellectual curiosityని తృప్తిపరుస్తాయేగాని, లోన మునిగి హృదయాన్ని చేరేందుకు అంతగా దోహదం చేయవు అనే నిర్ణయానికి వచ్చాము. సముద్రపు అలలు పైపైన తేలియాడటం మానివేసి, లోతుల్లోకి వెళ్లేందుకు సాయపడే భక్తి గీతాలను తన్మయులమై గానం చేస్తున్నాము. వ్యక్తిగతంగా కూడా రమణ నామస్మరణము, జపము, ధ్యానము, శ్వాసపై ధ్యాస రూపంలో ఉండే ప్రాణాయామము, ఇత్యాదులను ముఖ్య సాధనాలుగా యెంచుకొని, చిత్తవృత్తులను నిరోధించి, మనస్సును ఏకాగ్రము చేసి, కుశాగ్రమొనర్చి, సూక్ష్మ గ్రహణ శక్తిని పెంపొందించుకొని, అత్యంత సూక్ష్మమైన ఆత్మవస్తువును గ్రహించే యోగ్యతను, అనగా విచారణను సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నాము.

ఓం నమో భగవతే శ్రీరమణాయ

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# శ్రీ కృష్ణ భిక్షు

**మల్లాది ఫణిమాల**

కృష్ణ భిక్షుగా పిలువబడే ఈ రమణ భక్తుని పేరు శ్రీ ఓరుగంటి వెంకట కృష్ణయ్యగారు. వీరు 'లా'లో పట్టభద్రులు. ఆధ్యాత్మిక కృషికి మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వటం చేత వీరు చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రాక్టీస్ చేయలేదు. శ్రీకృష్ణ భిక్షు చిన్న పిల్లవాడిగా ఉన్నపుడు వారి బాబాయిగారి ఇంటికి వెళ్లడం జరిగింది. బాబాయ్ గారి ఇంట్లో శ్రీరమణుల పటం చూసి దానిపట్ల గాఢంగా ఆకర్షితులయ్యారు కృష్ణ భిక్షు. వారి బాబాయి శ్రీరమణులతో పాటు విరూపాక్ష గుహలో ఉన్నారు. శ్రీరమణగీతలోని మొదటి పృచ్ఛకులు, అంటే ప్రశ్నలు వేసిన వారిలో శ్రీకృష్ణ భిక్షు గారి బాబాయి గారు కూడా ఒకరు. వారు చిన్న వయసులోనే రమణ గీతను ఎంతో ఆసక్తితో చదువుతూ ఉండేవారు.

శ్రీకృష్ణ భిక్షుగారు 1936వ సంవత్సరంలో శ్రీరమణ లీల అనే పుస్తకాన్ని రచించి, ప్రచురణ చేసినప్పటికీ శ్రీరమణుల జీవితానికి సంబంధించిన సంఘటనలలో కొన్ని మార్పులు ఉండటం చేత శ్రీరమణులు స్వయంగా ఆ పుస్తకంలో కొన్ని అంశాలని సరిదిద్దారు. 1949వ సంవత్సరంలో శ్రీరమణుల ఎదురుగా కూర్చుని ఈ పుస్తకాన్నంతటినీ చదివి వినిపించారు శ్రీకృష్ణ భిక్షు. శ్రీరమణులు మరల ఆ పుస్తకంలో, వారి జీవితానికి సంబంధించిన కొన్ని

ఘట్టాలను జరిగింది జరిగినట్లుగా సరిదిద్ది వ్రాసారు. కాబట్టి శ్రీకృష్ణ భిక్షు గారు రచించినటువంటి 'శ్రీరమణ లీల' అనే గ్రంధంలో రచింపబడిన ప్రతి అంశాన్ని శ్రీరమణులు చూసి, విని, సరిదిద్దడం ఎంతో విశేషం. శ్రీరమణుల జీవిత చరిత్రను ఆవిష్కరిస్తూ ఎన్నో గ్రంథాలు ప్రచురింపబడినప్పటికీ ఈ గ్రంథము ఎంతో ప్రమాణికమైనది.

శ్రీకృష్ణ భిక్షు మద్రాసులో చదువుకునే రోజుల్లో శ్రీ కావ్యకంఠ గణపతి ముని వారిని కలుసుకోవడం జరిగింది. శ్రీ కావ్యకంఠుల వారి తపః శక్తి, వక్తృత్వ పటిమ, అణకువ, వారి విశేష పాండిత్యము -- వీటన్నింటినీ గమనించి మిక్కిలి ఆశ్చర్యానికి లోనైన శ్రీకృష్ణ భిక్షు గారు కావ్యకంఠులవారు ఇంత గొప్ప వారైతే వారి గురువు గారు అయినటువంటి శ్రీరమణులు ఎంత గొప్పవారు అయ్యి ఉంటారు అని తలచి శ్రీరమణులను దర్శించుకోవటానికి వారి స్నేహితునితో కలిసి శ్రీరమణాశ్రమానికి బయలుదేరి వెళ్లారు. ఆశ్రమంలో నిరాడంబరతకు రూపమైన శ్రీరమణులను చూసి ఎంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. శ్రీరమణులు కృష్ణ భిక్షు గారిని వారి స్నేహితుడిని చూడగానే ఎంతో ఆప్యాయతతో, ''మీరు భోజనం చేశారా? అని అడిగారు'' వాళ్ళిద్దరూ, ''ఊళ్ళో భోజనం చేసి మీ వద్దకు వచ్చాము'' అని చెప్పగానే, ''మీరు ఇక్కడే భోజనం చేసి ఉండొచ్చు కదా!'' అని పలికి ఎంతో ఆప్యాయతను కురిపించారు శ్రీరమణులు.

శ్రీరమణాశ్రమమునందు గడిపిన మూడు రోజుల అనుభవం శ్రీకృష్ణ భిక్షు గారిపై గాఢమైన ముద్ర వేసింది. సద్గురు రమణుల నోటి వెంట జాలువారిన ప్రతి మాట అమృతతుల్యంగా శ్రీకృష్ణ భిక్షుకి గోచరించేది. వారు కాశీకి వెళ్లి తిరిగి వచ్చాక సుమారు ఐదు నెలల పాటు పాండిచ్చేరిలో గడిపారు. ఎక్కడికి వెళ్ళినా, ఎంత మందిని కలిసినా, "మీరు ఏదో ఒక తప్పు చేస్తున్నారు. ఆధ్యాత్మిక అభివృద్ధి కావాలంటే మీరు చేయవలసినది మరొకటుంది! మీరు కొనసాగించే సాధనలో కొన్ని పొరపాట్లు ఉన్నాయి." ఇలా ఎవరికి తోచినట్లుగా వారు అంటూ ఉండడం, సలహాలు ఇవ్వడం సాధారణ విషయంగా మారింది. అయితే ఇలా తనలో మరియు తాను చేసే సాధనలో తప్పులను మాత్రమే యెంచి చూపించే వారికి మరియు శ్రీరమణులకు స్వభావంలో, కారుణ్యంలో, కలుపుగోలుతనంలో ఉత్తర దక్షిణ ధ్రువాలకు ఉన్నంత దూరం ఉన్నదని శ్రీకృష్ణ భిక్షు గారికి అనిపించింది. తన చుట్టూ ఉన్న వారు తనలో తప్పులను మాత్రమే ఎత్తి చూపించగా శ్రీరమణులు మాత్రము వారిలో ఏ తప్పును పట్టకపోగా "ఇలా చేయి అలా చేయి" అనే ఆంక్షలు కూడా విధించకపోవడం వారిని ఎంతో ఆకట్టుకున్నది. "నేను నీ వాడిని, భగవాన్!" అని చెప్పుకుని, సంపూర్ణ శరణాగతి చెందిన ఉత్తర క్షణాన శ్రీరమణులే అన్ని వ్యవహారాలు చూసుకుంటారనియూ, ఈ విషయంలో వారు అనన్యసములు అనియు శ్రీకృష్ణ భిక్షుగారు తరచు అంటూ ఉండేవారు.

క్రిష్ణ భిక్షు గారికి భగవాన్ పితృ తుల్యులు. భగవాన్ పట్ల పరిపూర్ణమైన నమ్మకంతో వారు చూపించిన మార్గాన్ని మాత్రమే శ్రీకృష్ణ భిక్షు అనుసరించేవారు. నిజమైన భక్తుడు తన యోగక్షేమాలు గురువు చేతుల్లో ఉన్నాయన్న హామీతో గురువును మనస్ఫూర్తిగా ప్రేమించి గురువుగారి పాదాలవద్ద జీవిస్తూ, అన్ని వేళల గురువు పట్ల ప్రేమ, శ్రద్ధ కలిగి ఉండడం సహజం. కృష్ణ భిక్షు ఇటువంటి శిష్యుల కోవకి చెందినవారు. శ్రీరమణులను పూర్తిస్థాయిలో నమ్మి, వారికి శరణాగతి చెంది జీవించారు. శ్రీరమణులతో పాటే ఒకే గదిలో భోజనం చేసి ఒకే గదిలో పడుకునేవారు. అంతేకాక శ్రీరమణులతో కబుర్లు చెప్పుకుంటూ చలోక్తులు కూడా విసిరేవారు. ఈ విధంగా ఎల్లప్పుడు శ్రీరమణుల ప్రేమకు, శ్రద్ధకు కట్టుబడి ఉండేవారు కృష్ణ భిక్షుగారు.

వారు ఆశ్రమానికి వెళ్ళిన తొలి రోజులలో వారు అంతకు పూర్వం జపిస్తూ ఉండే గాయత్రీ జపాన్ని కొనసాగించమని శ్రీరమణులు ప్రోత్సహించేవారు. "కొన్నాళ్ల తర్వాత ఈ మంత్రం అర్థం తెలుసుకుని ఆ అర్థాన్ని ధ్యానించవచ్చా భగవాన్?" అని కృష్ణ భిక్షు రమణులను అడిగారు. "ఆ మంత్రాన్ని జపించేది ఎవరో కనుక్కో" అని భగవాన్ అతి సూక్ష్మంగా కృష్ణ భిక్షుని ఆత్మ విచారణ మార్గం వైపు మళ్లించారు. వీరు తల్లిచాటు బిడ్డ వలె ఎప్పుడూ రమణుల చెంతనే ఉండేవారు. పసిబిడ్డ ఏ చిన్న కష్టమొచ్చినా తల్లికేసి పరుగిడి చేరుకున్నట్లే, కృష్ణ భిక్షు తనకి ఏ కష్టం వచ్చినా సరే శ్రీరమణుల వైపే తిరిగి వారిని సహాయం అర్థించేవారు.

శ్రీరమణులు వెంటనే తేలికగా పరిష్కారం చేసేవారు. శ్రీరమణులకు దూరంగా ఉన్నప్పుడు కూడా "రమణ", "రమణ" అంటూ వారి నామాన్ని స్మరణ చేసి వారి అభయ హస్తాన్ని పొందేవారు కృష్ణ భిక్షు.

ఒకరోజు భగవాన్ కూరగాయలు తరుగుతూ ఉండగా ఆశ్రమ వంటశాలలో కృష్ణ భిక్షు, "నన్ను కూడా సహాయం చేయనివ్వండి, భగవాన్" అన్నారు. ఆయన భగవానులకు సహాయపడదాము అనే ఉద్దేశంతో మూడుసార్లు కత్తి తీసుకున్నారు. మూడుసార్లు రమణులు ఆ కత్తిని కింద పెట్టించారు. అది ఏమని కృష్ణ భిక్షు అడిగితే, "నువ్వు ఇంటి దగ్గర కూరగాయలు కోస్తావా? అని రమణులు వారిని ప్రశ్నించారు. "నేను ఇంటి వద్ద ఈ పని చేయవలసిన అవసరం లేదు భగవాన్!" అన్నారు కృష్ణ భిక్షు. భగవాన్ నవ్వి, "ఏమిటి! ఇక్కడ ఇంటివద్ద ఉన్నట్లుగా లేవా!?" అని అడిగారు. కఠినమైన సాధన చేసేటప్పుడు ప్రతి పనిని కర్తృత్వ భావన లేకుండా చేసి ఆత్మగానే నిలిచిపోవాలి. అలా ఆత్మలో నిలిచిపోయినప్పుడే సాధకుడు ఎల్లప్పుడూ హృదయంలో సహజంగా 'నేను'గా ఉండిపో గలుగుతాడు అని బోధ చేయడమే శ్రీరమణుల ఉద్దేశ్యము.

ఒకసారి శ్రీరమణులను కీర్తిస్తూ, వీరు ఒక పద్యాన్ని వ్రాశారు. ఆ పద్యం యొక్క సారాంశం ఈ విధంగా ఉంది. "మీరు ఉత్తర జన్మలలో కూడా మాతోనే ఉండాలి, భగవాన్!" అని దాని భావం. శ్రీరమణులు, "ఈ జన్మ చాలదా? ఇంకా జన్మలు ఉండాలని కోరుకుంటున్నారన్న మాట..." అని అన్నారు. కించిత్ అమర్యాదగా

వ్రాసినందుకు ఆశ్రమంలో కొంతమంది కృష్ణ భిక్షుని మందలించారు. మరికొంతమంది శ్రీరమణులు సాక్షాత్తు ఈశ్వరుని కుమారుడే అని, అందుచేత వారికి మానవ దేహం అవసరం లేదని అన్నారు. అందరి అభిప్రాయాన్ని విని కృష్ణ భిక్షు ఇలా అన్నారు. ''రమణులు మళ్లీ మళ్లీ జన్మిస్తారు. వారికి అవసరం ఉండి కాదు! మనకి అవసరం కాబట్టి. ''కృష్ణ భిక్షు అన్న ఈ మాటలను రమణులు విని, ''నిజమే'' అనేసి మౌనం వహించారు. ఆదిశంకర భగవత్పాదుల వారు, శ్రీరమణ మహర్షులవారు, శ్రీ చంద్రశేఖర సరస్వతీంద్రుల వారు... ఇటువంటి మహా గురువులు మానవాళిని ఉద్ధరించుటకు ఈ భూమిపై అవతార స్వీకారం చేస్తారు.

ఉదారబుద్ధి గల కృష్ణ భిక్షు మిత్రుడు ఎవరో శ్రీకృష్ణ భిక్షు గారికి నెలకు 27 రూపాయలు పంపించేవారు. ఆయన అందులో నుండి 20 రూపాయలు ఆశ్రమానికి ఇచ్చి, మిగిలిన ఏడు రూపాయలు తన ఖర్చులకు ఉంచుకునేవారు. ఆయన న్యాయవర్తన ఎంతో గౌరవాన్ని కలిగించేదిగా ఉండేది అనియూ, కృష్ణ భిక్షు వంటి నిరాడంబరుడయిన వ్యక్తి శ్రీ రమణాశ్రమం కిరీటం లోని ఒక మణి వంటివారు అని శ్రీ గణేశన్ గారు తరచూ భక్తులతో అంటూ ఉంటారు. అంతిమ దినాలలో శ్రీకృష్ణ భిక్షు, ''రమణ... రమణ.... రమణ'' అని నిరంతరం జపిస్తూనే ఉండేవారు. చనిపోయే చివరి క్షణంలో ''భగవాన్! నేను వచ్చేస్తున్నాను'' అంటూ శ్రీరమణైక్యం చెందిన గొప్ప భక్తులు శ్రీకృష్ణ భిక్షు.

# We are the World

(Talk 135B)

Dr. K.Subrahmanaian

Nothing is permanent or real; everything keeps changing, including relationships. It appears to be friendship for some time, and then it is enmity. Relationships change because of *maya*; we mistakenly believe that the world is something outside of ourselves. Shankara says that there is the mind, the body, and then the world; underneath all these, there is something – the *atman*. The mind changes from time to time. As for the *atman*, which is pure, and the basis of the entire universe, it is not affected by anything that happens. The mind itself comes out of the *atman*, and then, it goes back into it. The *sheshtas* or the activities of the mind disturb us and cause unhappiness; the *atman* or consciousness, however, remains unaffected.

Our ancestors believed that the entire world is one, and it exists not outside, but inside us. If we keep this in mind, there will be less tension. I think the world is outside of me, but it is not so, because everything is in the *atman*. If everything is in the *atman*, I am in the *atman*, and the world is in the *atman* as well. Therefore, the conclusion is: I am not different from the world. I am the world. The reason I am not able to experience this is that I identify myself with the body. I think I am the body, and therefore, I separate myself from the rest of the world. I see myself and the world as two different things. In order to overcome

this *maya* or delusion, I need to get rid of this notion that I am the body.

We are able to overcome our body consciousness for a few hours every day when we are in deep sleep. In this state, we are not conscious of the world, the mind, the body, or anything else. In deep sleep, we are very happy, and when we get up in the morning, we say that we slept well. That is, when the mind merges into the self, there is extraordinary happiness. However, the moment we get up, we become conscious of the mind. The world, the mind and the body appear together, and we become conscious of all three. Shankara says that the distinction between the world, the mind and the body is the result of our thinking that we are the body. The moment we realize that we are not the body, we become pure *atman*. If we constantly remind ourselves through various ways that we are not the body, we realize that we, like everything else in this universe, are pure *atman*.

